ChimataMusic.com

# కుర్రాళ్ళోయ్ కుర్రాళ్ళు.. వెర్రెక్కి వున్నోళ్ళు!!

**చిత్రం: అందమైన అనుభవం (1979)**

**పాడినవారు: S P బాలు**

**గీతరచయిత: ఆచార్య ఆత్రేయ**

**సంగీతం: M S విశ్వనాథన్**

---

**పల్లవి:**

కుర్రాళ్ళోయ్ కుర్రాళ్ళు.. వెర్రెక్కి వున్నోళ్ళు..
కళ్ళాలే లేనోళ్ళు.. కవ్వించే సోగ్గాళ్ళు!!

కుర్రాళ్ళోయ్ కుర్రాళ్ళు.. వెర్రెక్కి వున్నోళ్ళు..
కళ్ళాలే లేనోళ్ళు.. కవ్వించే సోగ్గాళ్ళు!!

ఆటగాళ్ళు పాటగాళ్ళు అందమైన వేటగాళ్ళు
హద్దులేవి లేని వాళ్ళు... ఆవేశం ఉన్నవాళ్ళు..
తారారరీ ఓ..

కుర్రాళ్ళోయ్ కుర్రాళ్ళు.. వెర్రెక్కి వున్నోళ్ళు..
కళ్ళాలే లేనోళ్ళు.. కవ్వించే సోగ్గాళ్ళు!!

**చరణం 1:**

గతమును పూడ్చేది వీళ్ళు.. అ.. చరితను మార్చేది వీళ్ళు
కథలై నిలిచేది వీళ్ళు.. ఒ.. కళలకు పందిళ్ళు వీళ్ళు..

వీళ్ళేనోయ్ నేటి మొనగాళ్ళూ!!

చెలిమికెపుడు జతగాళ్ళు.. చెడుకి ఎపుడు పగవాళ్ళు
వీళ్ళ వయసు నూరేళ్ళు.. నూరేళ్ళకు కుర్రాళ్ళూ!!

ఆటగాళ్ళు పాటగాళ్ళు అందమైన వేటగాళ్ళు
హద్దులేవి లేని వాళ్ళు... ఆవేశం ఉన్నవాళ్ళు..
రారారరీ ఓ..

కుర్రాళ్ళోయ్ కుర్రాళ్ళూ.. వెర్రెక్కి వున్నోళ్ళు..
కళ్ళాలే లేనోళ్ళు.. కవ్వించే సోగ్గాళ్ళు!!

## చరణం 2:

తళతళ మెరిసేటి కళ్ళు.. హో.. నిగనిగ లాడేటి ఒళ్ళు..
విసిరే చిరునవ్వు జల్లు.. హ.. ఎదలో నాటెను ముల్లు..
తీయాలోయ్ దాన్ని చెలి వేళ్ళూ!!

నిదుర రాని పొదరిల్లు.. బ్రహ్మచారి పడకిల్లు
మూసివున్న వాకిళ్ళు.. తెరచినపుడె తిరునాళ్ళూ!!

ఆటగాళ్ళు పాటగాళ్ళు అందమైన వేటగాళ్ళు
హద్దులేవి లేని వాళ్ళు... ఆవేశం ఉన్నవాళ్ళు..
తారారరీ ఓ..

## చరణం 3:

నీతులు చెప్పే ముసలాళ్ళు.. నిన్న మొన్నటి కుర్రాళ్ళు..
హో.. దులుపెయ్ ఆనాటి బూజులు.. మనవే ముందున్న రోజులు..
తెంచేసెయ్ పాత సంకెళ్ళూ!!

మనుషులె మన నేస్తాలు.. come on clap..  మనసులె మన కోవెల్లు.. everybody

హ హు హ హు..

మనుషులె మన నేస్తాలు.. మనసులె మన కోవెల్లు

మనకు మనమె దేవుళ్ళు.. మార్చిరాయి శాస్త్రాలూ!!

ఆటగాళ్ళు పాటగాళ్ళు అందమైన వేటగాళ్ళు

హద్దులేవి లేని వాళ్ళు... ఆవేశం ఉన్నవాళ్ళు..

రారారరీ ఓ..

కుర్రాళ్ళోయ్ కుర్రాళ్ళూ.. వెర్రెక్కి వున్నోళ్ళు..

కళ్ళాలే లేనోళ్ళు.. కవ్వించే నోగ్గాళ్ళు!!

**come on every body join together** హో.. హు.. హో.. హు